క్లుప్తంగా

నేడు ఎంపీ బాలశౌరి రాక

తోట్లవల్లూరు: మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి మండలంలోని భద్రిరాజుపాలెం గ్రామంలో బుధవారం పర్యటిస్తారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి మంగళవారం తెలిపారు. గ్రామంలో రూ.65 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రాలను పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికతో కలిసి ఆయన ప్రారంభిస్తారని చెప్పారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని వెంకటేశ్వర రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట



పామర్రు: స్థానికులు ఘంటసాల త్రివిక్రమ సాయిరాం నాగ వెంకట హరి సునీత దంపతుల సౌజన్యంతో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణ మయ్యప్ప శరణ ఘోషతో సాయిరాం ఇంటి నుంచి సుమారు రూ.లక్షల విలువ గల పంచలోహాలతో తయారు చేసిన అయ్యప్ప స్వామి విగ్రహానికి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక అంకమ్మతల్లి ఆలయానికి అందజేశారు. ఆలయంలో స్వామికి విశేషంగా పంచామృతాలతో అభిషేకాలను శాస్త్రోక్తంగా అయ్యప్ప గురుస్వామి మండపాక శంకరబాబు బృందంచే నిర్వహించారు. అనంతరం ఆలయంలో అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంకమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు పరదా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రధాని ప్రశంసలు



ముదినేపల్లి రూరల్: స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ప్రధాని నరేంద్రమోదీ నుంచి మంగళవారం ప్రశంసాపత్రాలు అందుకున్నారు. విద్యార్థులలో పరీక్షలపై భయం, ఒత్తిడి నివారించేందుకు ఐదు అంశాలకు సంబంధించి ప్రధాని మోదీ ఈ ఏడాది జనవరి 27న పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో ప్రధానితో తమ ఆలోచనలు పంచుకున్నారు. విద్యార్థులను అభినందిస్తూ ప్రధానమంత్రి కార్యాలయం నుంచి మంగళవారం అభినందన పత్రాలు అందినట్లు ప్రిన్సిపాల్ బలుసు రఘురామయ్య తెలిపారు. విద్యార్థులు గంట్యా రవికిరణ్, పేరుబోయిన ఊహా, యర్రంశెట్టి రేష్మా, మత్తి దివ్యశ్రీ ప్రశంసాపత్రాలు అందుకోగా ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు వీరిని అభినందించారు.

ఆటోడ్రైవర్‌కు గాయాలు

కాసానగర్(మోపిదేవి): వ్యాన్ ఢీకొనడంతో ఆటోడ్రైవర్ గాయపడ్డాడు. కాసానగర్ వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్‌ఐ సీహెచ్ పద్మ తెలిపిన వివరాల ప్రకారం.. వేకనూరుకు చెందిన ఆటో డ్రైవర్ తుంగల లక్ష్మీకాంతారావు చల్లపల్లి నుంచి అవనిగడ్డ వైపు వెళుతుండగా కాసానగర్ మలుపు వద్ద మచిలీపట్నం నుంచి నెల్లూరు వైపు వెళుతున్న వ్యాన్ ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన లక్ష్మీకాంతారావును 108 వాహనంలో మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




గుడివాడ భీమేశ్వరాలయంలో పుష్పాలంకరణలో అమ్మవారు


తటివర్రురోడ్‌లో శ్రీమహిషాసు రమర్దినీదేవిగా అమ్మవారు


సింగరాయపాలెంలో పుష్పశయన అలంకరణ


వేమవరంలో మహిషాసురమర్దినీదేవిగా..


తోట్లవల్లూరులో దుర్గమ్మ గ్రామోత్సవం


కూచిపూడిలో పుష్పాలంకరణలో అమ్మవారు

ముగిసిన దసరా ఉత్సవాలు

కైకలూరు: అత్యంత వైభవోపేతంగా జరిగిన దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. కై కలూరు శ్యామలాంబ అమ్మవారు చివరి రోజు పుష్పశయన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కామెడీ ప్రదర్శన ఆకట్టుకుంది. ఆలయ ఈవో వీఎన్‌కే.శేఖర్, చైర్మన్ గుర్రం రాంబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కైకలూరు టౌన్, రూరల్ పోలీసు స్టేషన్లలో జరిగిన ఆయుధ పూజలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పాల్గొన్నారు. రూరల్, టౌన్ సీఐలు బి.కృష్ణకుమారి, ఆకుల రఘు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, పోలీసు సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ దంపతులు షిర్డీ సాయిబాబాను మంగళవారం దర్శించుకున్నారు. మందిర కమిటీ అధ్యక్షుడు కొనిజేటి శ్రీనివాసరావు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. మందిర కమిటీ సభ్యులు శీతల శోభన్‌బాబు, వరద బాబు, యానాలా బసవయ్య, చందలూరి మల్లికార్జునరావు, కన్నా కళ్యాణ్, మాంగంటి రామకృష్ణ, కామ్మలి సుబ్బారావు పాల్గొన్నారు. కైకలూరు కన్యకాపరమేశ్వరీ అమ్మవారు దేవస్థానం, ఆటపాక రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. కైకలూరు శ్యామలాంబ ఆలయంలో ఈ నెల 28న వేద సభ జరుగుతుంద ఈవో చెప్పారు.

మండవల్లి: స్థానిక మల్లేశ్వరస్వామి ఆలయం, రామాలయం, ఆంజనేయస్వామి ఆలయం, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, లోకుమూడి దత్తాశ్రమం తదితర ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. లోకుమూడి దత్తాశ్రమంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పూజలు చేశారు.

గుడివాడ టౌన్: పట్టణంలోని అన్ని దేవాలయాల్లో అమ్మవారిని మహిషాసురమర్ధినిగా అలంకరించి భక్తులకు దర్శనానికి ఉంచారు. దసరా నవరాత్రి మహోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ అధికారులు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం స్థానిక బంటుమిల్లి రోడ్‌లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో అమ్మవారిని పుష్పాలంకరణ చేసి భక్తులకు దర్శనానికి ఉంచారు.


పోలీసు స్టేషన్‌లో ఆయుధ పూజకు ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న సీఐలు


లోకుమూడి దత్తాశ్రమంలో హోమం నిర్వహిస్తున్న ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ

కూచిపూడి(మొవ్వ): శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మంగళవారం నాట్యాచార్యుల ఇలవేల్పు బాలా త్రిపుర సుందరీ అమ్మవారు రాజరాజేశ్వరీ దేవిగా దర్శనమిచ్చారు. మండలంలోని పెదపూడి, చినముత్తేవి, అయ్యంకి, నిడుమోలు, కాజ, కోసూరు, మొవ్వపాలెం,మొవ్వ, గూడపాడు దేవాలయాల్లో అమ్మవారి వేడుకలు నిర్వహించారు.

గుడ్లవల్లేరు: వేమవరం కొండలమ్మతల్లి అమ్మవారు శ్రీ మహిషాసురమర్దినీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పండితుల వేద మంత్రోచ్ఛరణ నడుమ అమ్మవారి సన్నిధిలో హోమాలు చేపట్టారు. సాయంత్రం అమ్మవారు రాజరాజేశ్వరీ దేవిగా దర్శనమిచ్చారు. శమీ పూజ నిర్వహించారు. ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

జుఝువరం(పామర్రు): మండల పరిధిలోని జుఝువరం గ్రామంలో భవాని మందిరంలో పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. దుర్గా దేవికి విశేషపూజలు చేసి అమ్మవారికి కొబ్బరికాయకు కొట్టి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవాని భక్తులు భవాని దీక్షా పరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పామర్రు: దేవీ శరన్నవరాత్రుల ముగింపు సందర్భంగా సోమవారం పలు ఆలయాల్లో విశేషంగా పూజలు చేసి స్వామివార్ల గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక విష్ణాలయంలోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి, వీరాంజనేయస్వామి ఆలయాల్లో విశేషంగా పూజలు చేశారు. సాయంత్రం స్వామివార్లను ఊరేగింపుగా స్థానిక జమ్మిచెట్టు వద్దకు తీసుకువెళ్లారు. జమ్మిపూజలను బి.ఫణికుమార్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ కందుల వెంకటరెడ్డి, అర్చకులు లంకా భీష్మకుమార్, ఆర్ గోపి, ఆర్.ముకుంద, స్థానిక భక్తులు పాల్గొన్నారు.


జుఝువరంలో పూజలు చేస్తున్న ఎంపీపీ అశోక్‌కుమార్


పామర్రులో స్వామి వార్ల గ్రామోత్సవం

పుష్పశయన అలంకరణలో అమ్మవారు

ముదినేపల్లి రూరల్: దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని సింగరాయపాలెం అమృతేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు పుష్పశయన అలంకరణలో మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారంతో ఉత్సవాలు పలుచోట్ల ముగిసినప్పటికీ ఇక్కడ అమ్మవారిని మాత్రం మంగళవారం అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ అర్చకుడు రుద్రపాక ప్రసాద్ ఆధ్వర్యంలో పూలతో అమ్మవారిని అలంకరించగా ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణ చేశారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా చినకామనపూడి, చిగురుకోట, ముదినేపల్లిలో సోమవారం అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

తోట్లవల్లూరు: శరన్నవరాత్రి వేడుకల చివరి రోజున తోట్లవల్లూరులోని శ్రీ భ్రమరాంబ చెన్నమల్లికార్జున స్వామి ఆలయంలో అమ్మవారు శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కనకదుర్గమ్మ కాలనీ వద్ద శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ముగిశాయి. సోమవారం అమ్మవారి గ్రామోత్సవం తీన్‌మార్ డప్పులు, డీజే పాటలతో కోలాహలంగా సాగింది. గ్రామోత్సవం అనంతరం అమ్మవారి విగ్రహాన్ని కేఈబీ కాలువలో భక్తులు నిమజ్జనం చేశారు.

గుడివాడరూరల్: దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారంతో ముగిశాయి. 9రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. తటివర్రురోడ్‌లో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో అమ్మవారు చివరిరోజు మహిషాసురమర్దినీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి విశేష అలంకరణలు చేసి వేదపండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ పందిరి వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ సభ్యులు బేతంశెట్టి వెంకటరవికుమార్, ఈశ్వర్‌కుమార్, చంటి, నాగేశ్వరరావులు చర్యలు చేపట్టారు. సాయంత్రం అమ్మవారు శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ముగిసిన కోటికుంకుమార్చన

మండవల్లి: మండలంలోని లోకుమూడి దత్తాశ్రమంలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన కోటి కుంకుమార్చన, చండీయాగము మంగళవారం ముగిసింది. శత చండీయాగ పూర్ణాహుతితో ముగిశాయి. ఈ సందర్భంగా కలశ జలముతో మంగళవారం గణపతికి, దత్తాత్రేయుడికి అభిషేకం నిర్వహించారు. భక్తులచే శమీపూజ జరిగింది. ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురజాడ ఉదయ్‌శంకర్, కనకదుర్గ దంపతుల పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్‌వీఎస్ సూర్యనారాయణరాజు, కె శివప్రసాద్, జి.సంపతరావు, దాసరి శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, ఎ.మురళి, జె.మురళి, కమ్మిలి విఠల్‌రావు దంపతులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ముదినేపల్లి రూరల్: దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా గురజ శివాలయంలోని అమ్మవారిని మంగళవారం రాత్రి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ మీసాల రామకృష్ణ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ముదినేపల్లి, కలిదిండి ఎంపీపీలు రామిశెట్టి సత్యనారాయణ, చందన ఉమమహేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు మేడూరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ముత్యాల రాంబాబు, సాయిబాబు, దివి సతీష్, ఎనిగర్ల రాంబాబు, పేర్ని పృథ్వీ, ముప్పిరిశెట్టి శ్రీనివాసరావు, రంగమ్మ, పగడాల నాగు, పుట్టి కొండా, డొక్కు శ్రీనివాసరావు, జన్ను చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగన్‌తోనే సాధ్యం

ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కొనియాడారు. తామరకొల్లులో రూ.89 లక్షల నిధులతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఆయన మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ భట్రాజు శివాజీ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వ్యవసాయం, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో విప్లవాత్మకమైన మార్పులు సంతరించుకున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థను ఇతర దేశాలు సైతం కొనియాడుతున్నాయని చెప్పారు. సీఎం జగన్ దూరదృష్టితో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, సర్పంచ్‌ల సంఘ మండలాధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, ఎంపీటీసీ గంగుల వెంకట నరసమ్మ, వైఎస్సార్ సీపీ బీసీ నాయకుడు చేబోయిన వీర్రాజు, వివిధ గ్రామాల సర్పంచులు దానం మేరీ నవరత్న కుమారి, ఉలిసి వసంత కుమారి, జయమంగళ కాసులు, నున్న రాంబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు కుర్మా నెహెమియా, బోడావుల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ చిట్టేటి హేమ, నాయకులు ఉలిసి సత్యనారాయణ, మీగడ సత్యనారాయణ, బోడావుల వెంకటప్పయ్య, కాకర్ల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రవి కిరణ్, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



తామరకొల్లులో సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

కలిదిండి: స్థానిక కోరుకొల్లు రోడ్‌లో ఏ-1 ఆక్వా రైతు బజారు వారి నూతన ఆక్వా మందుల షాప్‌ను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, సర్పంచులు మసిముక్కల మారుతి ప్రసన్న, అల్లూరి మంగారావు, అనపర్తి వడ్డికాసులు, పీఏసీఎస్ అధ్యక్షుడు దాసరి చార్లెస్, మసిముక్కల వెంకటేశ్వరరావు, కట్టా పాండు, గుడివాడ ఫణికుమార్, కట్టా నాగ మల్లేశ్వరరావు, కలిదిండి రెడ్డి, యాళ్ల జీవరత్నం, ఏసుబాబు, పడమటి పాండు తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి: పెరికెగూడెంలో రూ.26 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్‌ను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) మంగళవారం ప్రారంభించారు. శిలాఫలకం ఆవిష్కరించారు. తొలుత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోదండ రామాలయంలో స్వామివారిని దర్శించారు. కార్యక్రమంలో నాయకులు చేబోయిన వీర్రాజు, సర్పంచ్ పెరుమాళ్ల పద్మ, ఏఎంసీ డైరెక్టర్ బావిశెట్టి స్వామి, గుడివాడ తమ్మిస్వామి, పీఏసీఎస్ అధ్యక్షుడు పెరుమాళ్ల రామకృష్ణారెడ్డి, చావలిపాడు శ్రీను, పెరుమాళ్ల పెదవెంకటేశ్వరరెడ్డి, జి ప్రదీప్, సుబ్బారావు, నాగబాబు, కొండ, ఆంజనేయులు, కొండారెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ

కలిదిండి: కలిదిండిలోని పాతాళ భోగేశ్వరస్వామి ఆలయంలో ప్రాకార మండపం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం అదృష్టం అని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. దేవస్థాన ప్రాకార మండపం నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు, ఆలయ ధర్మకర్త మండలి పూర్ణ కుంభంతో ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికారు. పాతాళ భోగేశ్వరస్వామి దర్శనం అనంతరం ఎమ్మెల్యే డీఎన్నార్ దంపతులు స్వామివారి ప్రాకార మండపానికి భూమిపూజ చేశారు. ఆలయ ప్రాకార మండపం (డోనర్స్ స్కీమ్) నిర్మాణం అంచనం విలువ రూ.3 కోట్ల 57 లక్షల 63 వేల 557గా ఆలయ ఈవో తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డీఎన్నార్ కలిదిండి గ్రామంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ అయినాల బ్రహ్మాజీ, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, సర్పంచ్‌లు మసిముక్కల మారుతి ప్రసన్న, ద్రోణాద్రి నాగలక్ష్మి, ఆలయ చైర్మన్ అడవి వెంకట గంగాధర శర్మ, ఆలయ ధర్మకర్త మండలి చిట్టూరి బుజ్జి, చెరుకువాడ బలరామరాజు, గుడివాడ ఫణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా సచివాలయ వ్యవస్థ


మోపర్రులో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- రూ.43 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభం

మోపర్రు(పెదపారుపూడి): సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సచివాలయాల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మోపర్రు గ్రామంలో ఉపాధి హామి పథకం కింద సుమారు రూ.43 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని సర్పంచ్ జూపల్లి రాజేశ్వరీతో కలిసి ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామంలో ప్రభుత్వ సేవలు చేరువ అయ్యాయన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో చెప్పిన అన్ని వాగ్దానాల్లో 98 శాతం పూర్తి చేశారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలన చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక వైఎస్సార్ సీపీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. వరి పంట పొలాలకు సాగునీరు అందటం లేదని రైతులు చెప్పగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. రెండు రోజుల్లో సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీపీ గోగం సురేష్, ఎంపీటీసీ మాద్దాలి జ్యోతి, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, పార్టీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ దొండపాటి రాంబాబు, సర్పంచ్‌లు కొమ్మ వెంకటేశ్వరరావు, గోళ్ళ సోమేశ్వరరావు, పాతూరి రమేష్, జువ్వనపూడి రాజు, నాగదేశి సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ నేతలు జూపల్లి వెంకట్రావు, జూపల్లి శేఖర్, బోయిన శివయ్య, గోళ్ల వెంకటేశ్వరరావు, మండవ జానకరామయ్య, మాద్దాలి అశోక్, చిగురుపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవార్ల గ్రామోత్సవం


అంకమ్మతల్లి అమ్మవారి ఊరేగింపు


గ్రామోత్సవంలో కన్యకా పరమేశ్వరీ అమ్మవారు

పామర్రు: దసరా నవరాత్రుల ముగింపు సందర్భంగా మంగళవారం రాత్రి పలు ఆలయాల్లో అమ్మవార్ల విగ్రహాలకు ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక కన్యకా పరమేశ్వరీ అమ్మవారిని, అంకమ్మతల్లి అమ్మవార్లను గ్రామంలో వైభవంగా ఊరేగించారు. తొలుత అంకమ్మ దేవాలయంలోశమీ వృక్షానికి కోటి పాండు రంగారావు దంపతులు పూజలు చేసి అనంతరం అమ్మవార్లను గ్రామ పురవీధుల వెండి మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో మహిళల మంగళ హారతులతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్లు బొగ్గరపు జాలయ్య, వరదా అప్పారావు, సభ్యులు కె.వెంకట మురళీ కృష్ణ, బి.సాయిబాబు, పేరయ్య, కె. దుర్గా ప్రసాద్, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

